నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 29.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+6/4 Pages: 14+6/4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 265 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

గురువారం, సూర్యోదయం: 6-35, సూర్యాస్తమయం: 6-22. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి మర్నాడు ఉదయం 6-22 వరకు. నక్షత్రం: చిత్త ఉదయం 10-22 వరకు, తదుపరి స్వాతి. వర్జ్యం: సాయంత్రం 4-33 నుంచి సాయంత్రం 6-19 వరకు. రాహుకాలం: పగలు 1-56 నుంచి పగలు 3-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-31 నుంచి ఉదయం 11-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: రాత్రి 3-06 నుంచి తెల్లవారుజామున 4-52 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

వైద్య కళాశాలకు రూ.8వేల కోట్ల విరాళం

ఐన్‌స్టీన్ బోర్డు ట్రస్టీ చైర్మన్ రూత్ గోట్టెస్‌మన్ దాతృత్వం

విద్యార్థుల ఫీజులు మాఫీ చేసిన కాలేజీ

› 8

అఖిలేశ్ యాదవ్‌కు సీబీఐ సమన్లు

› 8

మల్లన్నసాగర్‌లో ప్రస్తుతం పుష్కలంగా కనిపిస్తున్న నీళ్లు. కాళేశ్వరం ప్రాజెక్టు సాధించిన జల విజయాలకు ఇదే సాక్ష్యం.

నిజాలు తేలాలి.. నీళ్లు రావాలి!

రేపు బీఆర్ఎస్ కాళేశ్వర యాత్ర.. స్వాగతిస్తున్న తెలంగాణ సమాజం

- ఏం జరిగింది.. ఏం జరుగుతున్నది?
- వేలకోట్ల ప్రాజెక్టును వదిలేద్దామా?
- పర్యవసానాలేంది?.. భవిష్యత్తు ఏమిటి?
- తెలంగాణ ప్రజల మదిలో సవాలక్ష ప్రశ్నలు
- కార్యరంగంలోకి దిగిన బీఆర్ఎస్
- నిజనిర్ధారణ జరగాల్సిందేనని స్పష్టీకరణ
- పునరుద్ధరించుకోవాలి: వీ ప్రకాశ్
- ప్రాజెక్టు ప్రజల ఆస్తి: ఘంటా చక్రపాణి

› 2

'మేడిగడ్డ కుంగింది. అన్నారం పగిలింది. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు ఎంతమాత్రం పనికిరాదు. లక్షల కోట్లు వృథా.'

-ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న మాట.

'కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మేడిగడ్డ ఒక్కటే కాదు. పదుల సంఖ్యలో 15 రిజర్వాయర్లు, వేల కిలోమీటర్ల కాలువలు, వందల కిలోమీటర్ల సొరంగాలు. పదుల సంఖ్యలో పంప్‌హౌస్‌లు. అన్నింటి సమూహం ప్రాజెక్టు. అయినా రాజకీయ దురుద్దేశంతోనే ప్రాజెక్టుపై బుదరజల్లే కుట్ర చేస్తున్నారు. మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణ చేపట్టడకుండా మొత్తంగా ప్రాజెక్టునే మూలనపడేసే కుట్రను సర్కారు అమలు చేస్తున్నది.'

-ఇది బీఆర్ఎస్ వాదన.

'ప్రాజెక్టుల్లో సాంకేతిక లోపాలు సహజం. వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును వదిలేస్తారా? అది ప్రజల ఆస్తి. కారణాలను అన్వేషించాలి. ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురావాలి. అది ప్రభుత్వం తక్షణ కర్తవ్యం.'

-ఇది ఇంజినీరింగ్ నిపుణుల సూచన.

మేడిగడ్డను రిపేర్ చేస్తాం

ఎన్‌డీఎస్‌ఏ సిఫారసులకు అనుగుణంగా చర్యలు › 2

ప్రాజెక్టు సందర్శనకు సౌకర్యాలు కల్పిస్తాం: ఉత్తమ్

11,062 టీచర్ పోస్టులకు డీఎస్సీ

నేడు కొత్త నోటిఫికేషన్ విడుదల!

- కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన 5,089 పోస్టులు కలిపి జారీ
- పాత డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు
- గత దరఖాస్తులన్నీ చెల్లుబాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీకి డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్ గురువారం విడుదలకానున్నది. మొత్తం 11,062 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నది. వీటిల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులున్నాయి. ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1,016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను జారీచేస్తారు. గ్రూప్ -1 తరహాలోనే పాత నోటిఫికేషన్‌ను రద్దుచేసి, కొత్త పోస్టులను కలుపుకొని నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత డీఎస్సీకి 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారు. గత దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. అప్పట్లో దరఖాస్తు చేసుకొన్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే › 6వ పేజీలో

ప్రైవేటు చికిత్స అంత ఖరీదేం?

ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానల్లో వేర్వేరు చార్జీలు ఎందుకు?

ధరలను ప్రామాణీకరించండి లేదా సీజీహెచ్ఎస్ రేట్లు అమలుచేస్తాం

కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానల్లో వైద్య చికిత్సల ధరల్లో గణనీయమైన వ్యత్యాసం ఉండటంపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. దవాఖానల్లో అందించే వైద్యసేవల ధరల్లో ప్రామాణికత పాటించాలని, లేదంటే సీజీహెచ్ఎస్ రేట్లను అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంచేసింది. ప్రజాజీవితంలో పారదర్శకత కోసం వెటరన్స్ ఫోరం అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు బుధవారం విచారించింది. ఈ సందర్భంగా పై వ్యాఖ్యలు చేసింది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ (కేంద్ర ప్రభుత్వం) రూల్స్, 2012లోని 9వ నిబంధన › 8వ పేజీలో

రైల్వేలో సమ్మె సైరన్

మే 1 నుంచి నిరవధిక సమ్మెలోకి కార్మికులు

పాత పెన్షన్ అమలుకు డిమాండ్

ఎస్‌సీఆర్ మజ్దూర్ యూనియన్ వెల్లడి › 9

2029 నుంచి జమిలి ఎన్నికలు!

ప్రతిపాదించనున్నలా కమిషన్

ఏకకాల ఎన్నికలపై రాజ్యాంగంలో కొత్త చాప్టర్ చేర్చే యోచన › 8

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venkobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	135	228
₹ 62	Retail Live Bird kg	Skin Less kg
	157	259

Conditions Apply.

Issued in the interest of consumers

తొలిరోజే 19 వేల మంది విద్యార్థుల గైర్హాజర్

ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు డుమ్మా

నిమిషం నిబంధనతో భారీగా నష్టపోయిన విద్యార్థులు › 6

నేటి నుంచి సెకండియర్ పరీక్షలు ప్రారంభం

'ఫ్రీ బస్'కు మరో ఆటోడ్రైవర్ బలి

నడుస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఘటన › 3



అల్లోల అగ్రజునికి అశ్రునివాళి

"ధీరోదాత్తుడా" "అల్లోల అగ్రజుడా"

ఏమిచ్చి తీర్చుకోగలం మీ ఋణం... మీ ధర్మం ఆచరించడం... మీ మార్గం అనుసరించడం తప్ప....

మంచితనాన్ని మనసుకు గంధంలా అద్దుకొని అందరికి ప్రేమానురాగాలు పంచిన సహృదయులు, మంచికి మారుపేరుగా నిలిచిన నిరాడంబరులు, ఆకర్షించే రూపంతో ... అంతకు మించిన వినయంతో నిత్యం తలుచుకొనే స్మరనీయులు. తన ఆదర్శంతో జీవన లోతుపాతుల్ని సమాంతరంగా మేళింపించుకొని మనసున్న మనిషిగా ఎదిగిన మహనీయులు. సదాశయంతో వంశాన్ని ఉన్నత మార్గంలో నడిపి అల్లోల వంశానికి ఎంతో గౌరవాన్ని ఇనుమడింపజేసిన అమృతమూర్తి, మా నుండి దూరమైన వారి జ్ఞాపకాలు మా హృదయాలలో సజీవంగా ఉంటాయి. మేలు కోరే వారి ఆశయాలు ధ్వనిస్తూనే ఉంటాయి. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

శోకతప్తహృదయాలతో....

సమయం: తేది: 01-03-2024, శుక్రవారం ఉ॥ 12 గం॥లకు, పెద్దకర్మ

వేదిక: మా స్వగృహం, గ్రా॥ ఎల్లపెల్లి, మం॥ & జి॥ నిర్మల్ ✆ 99893 05555

బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, కార్యక్రమంలో పాల్గొని మా తండ్రి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.

భార్య : అల్లోల లలిత

కుమారుడు	- కోడలు	కూతురు	- అల్లుడు
అల్లోల ప్రశాంత్ రెడ్డి	- అపర్ణ	ప్రవీణరెడ్డి మదన్	- అన్‌మోల్ మదన్
మనుమరాలు	- అల్లోల వన్షిక	మనవడు	- ఆదిత్య మదన్
మనవడు	- అల్లోల సరంజయ్ రెడ్డి	మనుమరాలు	- ఆదిత్రి మదన్

తమ్ముళ్ళు	- మరదళ్ళు	అక్క-చెల్లెళ్ళు	- బావ-బావమరుదులు
అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి (మాజీ మంత్రివర్యులు)	- విజయలక్ష్మి	పి.అరుంధతి	- పి.క్రిష్ణారెడ్డి
అల్లోల మురళీధర్ రెడ్డి	- వినోద	ఎ.అమృత	- ఎ.సుదర్శన్ రెడ్డి
అల్లోల సురేందర్ రెడ్డి	- స్వర్గీయ సుచిత్ర	వి.లక్ష్మి	- వి.ప్రభాకర్ రెడ్డి
స్వర్గీయ అల్లోల నరసింహ రెడ్డి	- అరుణ	పి.విమల	- పి.సంతోష్ రెడ్డి
అల్లోల దేవేందర్ రెడ్డి	- దీపిక		

స్వర్గీయ అల్లోల హన్మంత్‌రెడ్డి గారు

జననం: 17-11-1945 మరణం: 19-02-2024

గ్రామం : ఎల్లపెల్లి, మండలం & జిల్లా : నిర్మల్

SHILPA WHISTLING WOODS (Vi) Uddammarry, Muduchintalapally (M), Malkajgiri (Dist) | THIRUMALA ESTATES Himayat Nagar, Hyd.

HOTEL THIRUMALA Nirmal | THIRUMALA THEATRE Nirmal

అల్లోల పరివారము మరియు బంధుమిత్రులు